**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 30 మార్చి, 2021.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : రాష్ట్రంలో 2020-2021సం॥ సీజన్‌కు చెఱుకు రైతుల బకాయిలు చెల్లించాలని కోరుతూ...**

**ఆర్యా!**

మన రాష్ట్రంలో గల ప్రయివేటు చక్కెరఫ్యాక్టరీ యాజమాన్యాలు 2020-2021 చెఱుకు క్రషింగ్ సీజన్ బిల్లులు రు.96.80 కోట్లు నేటికి రైతులకు చెల్లింపులు చేయలేదు.రైతులు తాము సరఫరా చేసిన చెఱుక్కి డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. చెఱుకు పంట 10-12 నెలలు పంట అయినందున ఆ పంట పండించి ఫ్యాక్టరీకి సొంత ఖర్చులతో సరఫరా చేసినందుకు రైతుకు పంటపై పెట్టిన పెట్టుబడి ఒక సంవత్సరం పూర్తి కాలం గడుస్తుంది. ఫ్యాక్టరీ యజమానులు చెల్లింపులు ఆలస్యం చేయడం వలన రెండు సంవత్సరాలు పైన పెట్టుబడులు తిరిగి రాక అప్పులకు వడ్డీలు, అపరాధరుసుములతో రైతులపై ఋణభారం పెరిగి కృంగిపోతున్నాడు. ఇంటి అవసరాలు, పిల్లల చదువు, పెళ్ళిళ్ళు అనారోగ్యసమస్యలకు డబ్బులు లేక చెఱుకు రైతులు నలిగిపోతున్నారు.

1966 షుగర్ కంట్రోల్ యాక్టు ప్రకారం రైతు ఫ్యాక్టరీకి చెఱుకు సరఫరా చేసిన 14 రోజులకు చెల్లింపులు చేయాలి. అలా గడువులో చెల్లింపులు చేయని యెడల ఆలస్యం అయిన కాలానికి 15శాతం వడ్డీతో కలిపి చెల్లింపులు చేయాలని చట్టం చెప్తుంది. అయినా మిల్లు యాజమాన్యాలు చట్టాన్ని లెక్కచేయడం లేదు. సంవత్సరాలు గడుస్తున్నా చెల్లింపులు చేయలేదు.

**(1)** చిత్తూరు జిల్లా సూదలగుంట మయూర్ షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు రూ॥ 34 కోట్లు

**(2)** చిత్తూరు జిల్లా నేతం షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు రూ॥ 36 కోట్లు

**(3)** నెల్లూరు జిల్లా పొదలకూరు షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు రూ॥ 11 కోట్లు

**(4)** విజయనగరం జిల్లా లచ్చయ్యపేట ఎన్.సి.ఎస్ షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు రూ॥ 15.80 కోట్లు

పైన తెలిపిన షుగర్ ఫ్యాక్టరీ యజమానులు చట్టాన్ని పట్టించుకోకుండా సంవత్సర కాలంగా చెఱుకు రైతులకు చెల్లింపులు చేయకుండా తిప్పుతున్నారు. ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యాలు స్పందించలేదు. రైతులు ఆందోళనలో వున్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా మయూర్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై మార్చి 15 వతేది నుండి చెఱుకు రైతులు పేమెంట్స్ ఇవ్వాలని నిరవధికంగా ఆందోళనలు చేస్తున్నారు. మీరు జోక్యం చేసుకొని చట్ట ప్రకారం చెఱుకు రైతుల బకాయిలు చెల్లింపులు తక్షణం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, చట్టాని ఉల్లంఘిస్తున్న మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి